క్లుప్తంగా

సంతలో అన్నదానం

నవాబుపేట: మండల కేంద్రంలో ప్రతి ఆదివారం జరిగే సంతకు వచ్చే జనాల కోసం ఉచిత భోజన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారి సంతకు వచ్చేవారి కోసం 22వారాలుగా ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. దీనిపై మండల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. వ్యాపార సంఘం మండలాధ్యక్షుడు సుధాకర్‌చారీ, నవాబుపేట డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు పుట్టి ఆంజనేయులు, రఘువీర్‌శర్మ, నిరంజన్, రఘు, చందు, వెంకటయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



చిన్నచింతకుంట: కొౌకుంట్ల మండలం అప్పంపల్లిలోని కొత్త కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోయ నర్సింహ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు దేవేందర్‌రెడ్డి, సంజన్న, కుమ్మరి నర్సింహులు, వేముల రాజారెడ్డి, పి.రాఘవ రెడ్డి, నాగిరెడ్డి ఉన్నారు.

ప్రహరీ నిర్మాణం ప్రారంభం



అడ్డాకుల: మండలంలోని బలీదుపల్లి గ్రామంలో బురుజుగడ్డ ఆంజనేయస్వామి, లోకేశ్వర స్వామి దేవాలయానికి ప్రహరీ నిర్మాణాన్ని దాతల సహకారంతో ఆదివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన చాకలి అరుణమ్మ కుటుంబ సభ్యులు రూ.7.50లక్షల సాయంతో ప్రహరీతో పాటు భక్తుల కోసం రెండు గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పురోహితుడు శ్రీకాంత్‌స్వామి ఆధ్వర్యంలో అరుణమ్మ, ఆమె కుమారులు మహేష్, సాయినాథ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దాతలను సన్మానించారు. కార్యక్రమంలో దయాకర్, శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, విజయవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌యాదవ్, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మహేష్‌సాగర్, ఆంజనేయులు, రఘు తదితరులు ఉన్నారు.

108లోనే ప్రసవం

మాగనూర్: కృష్ణా మండలంలోని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన పార్వతమ్మకు ఆదివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేశారు. గర్భిణిని మాగనూర్ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా.. నల్లగట్టు సమీపంలోకి రాగనే నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ రాకేష్ అంబులెన్స్‌లోనే కాన్పు చేయించారు. బాలింతతో పాటు బిడ్డ ఆరోగ్యంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వైద్య పరీక్షల కోసం మాగనూర్ ఆస్పత్రికి తరలించారు.

తవ్వారు.. వదిలేశారు



అమిస్తాపూర్ వద్ద మహబూబ్‌నగర్ నుంచి వచ్చే దారిలో రెండు నెలల క్రితం 'భగీరథ' పైప్‌లైన్ లీకవడంతో మరమ్మతు కోసం గుంతను తవ్వి అలాగే వదిలేశారు. దీంతో ఇది ప్రమాదకరంగా మారింది. ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటుచేయకపోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అమిస్తాపూర్‌లో చాకలిగేరికి వెళ్లే దారి ఉండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. చించోలీ–భూత్పూర్ మధ్య జాతీయ రహదారి వెడల్పులో భాగంగా ఒకేదారిగుండా రెండు వాహనాలను మళ్లించడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రయాణం సాగించేందుకు పాట్లు పడుతున్నారు. - భూత్పూర్

'ఆసరా' కోసం ఆరు కిలోమీటర్లు..



కుచ్చర్‌కల్‌లోని పోస్టాఫీస్ ముందు పింఛన్ల కోసం వేచి ఉన్న రాయపల్లి గ్రామ వృద్ధులు, వితంతువులు

● దివ్యాంగులు, వృద్ధులకు తప్పని ఇబ్బందులు

రాజాపూర్: ప్రభుత్వం నుంచి లభించే 'ఆసరా' పింఛన్ డబ్బులు పొందాలంటే ఆరు కిలోమీటర్లు వెళ్లక తప్పడం లేదు. దీంతో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ప్రతి నెల ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని రాయపల్లి గ్రామం ఒకప్పుడు కుచ్చరకల్ పంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేది. రేషన్ డీలర్‌షాప్, పోస్టాఫీస్ కుచ్చరకల్‌లోనే ఉండటంతో రాయపల్లి వాసులు అక్కడికి వెళ్లి తెచ్చుకునేవారు. 1995లో అప్పటి జడ్చర్ల ఎమ్మెల్యే దివంగత ఎర్రసత్యం ప్రత్యేక చొరవతో రాయపల్లిని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటుచేశారు. పోస్టాఫీస్ మాత్రం కుచ్చరకల్‌లోనే ఉండటంతో పింఛన్ డబ్బుల కోసం లబ్ధిదారులు ఆరు కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాయపల్లితో పాటు చెన్నవెల్లి, నర్సింగ్‌తండాలకు చెందిన వారు సైతం కుచ్చర్‌కల్‌కే వెళ్లాలి. వృద్ధులు, దివ్యాంగులు పింఛన్లు పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులే తమ గ్రామాలకు వచ్చి పింఛన్లు ఇస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పింఛన్ కోసం కుచ్చరకల్ వెళ్లాలి



ఆసరా పింఛన్ డబ్బులు తీసుకోవాలంటే రాయపల్లి నుంచి కుచ్చరకల్ వెళ్లాలి. కాళ్ల నొప్పులు ఉన్నా తప్పడం లేదు. ఆటోలో కానీ, ఎవరినైనా అడిగి బైక్ మీద వెళ్తా. ఒక్క దినమంతా ఇక్కడే పోతది. సారోళ్లు గ్రామానికి వచ్చి పింఛన్లు ఇవ్వాలి.

– ఆలూరి లక్ష్మయ్య, రాయపల్లి

పని వదులుకొని..



పింఛన్ తీసుకోవాలంటే పనులు వదులుకొని కుచ్చరకల్ వెళ్లాలి. కూలీనాలి చేసుకుంటే పూట గడుస్తది. మాలాంటి వారి బాధలు అర్థం చేసుకొని మాఊళ్లోనే పింఛన్లు ఇవ్వాలి.

– లక్ష్మమ్మ, రాయపల్లి

గ్రామీణ క్రీడాకారులకు కేంద్రం ప్రోత్సాహం

● ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ క్రీడలు: గ్రామీణ క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆర్‌కే స్పోర్ట్స్ కరాటేడూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపీ కప్ కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్‌ను ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం కోసం ఖేలో ఇండియాను ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పార్లమెంట్ ఉన్నప్పటికీ పిల్లల కోసం ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈరోజుల్లో ప్రతి ఆడపిల్లకు కరాటే శిక్షణ నేర్పించాలన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో దోహదపడుతుందన్నారు. 30ఏళ్లుగా కరాటే శిక్షణ అందజేస్తున్న మాస్టర్ రవి కుమార్‌ను అభినందించారు. ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు పాల్గొనగా వారికి కటా, కుమితే, టీమ్ కటా, వెపన్ అంశాల్లో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఆర్‌కే స్పోర్ట్స్ కరాటేడూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ కె.రవికుమార్, సలహాదారులు విజయ్‌కుమార్, నిహాస్ షోటోకాన్ చీఫ్ రవీందర్‌కుమార్, రవినాయక్, సలాం, శంకర్‌నాయక్, పద్మాచారి, రఘువీర్ ప్రతాప్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

ఎంపీకి టీజీఓల సన్మానం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగుల వ్యక్తిగత ఆదాయపన్ను స్లాబ్‌ను 5 లక్షల నుంచి 12లక్షలకు పెంచడంపై తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణగౌడ్ హర్షం వ్యక్తంచేశారు. ఆదివారం స్థానిక స్టేడియం మైదానంలో మహబూబ్‌నగర్ ఎంపీ అరుణను టీజీఓ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి ఓ మొక్కను బహూకరించారు. ఈసందర్భంగా ఉద్యోగుల తరపున ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. టీజీఓ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, కార్యదర్శి వరప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనుగౌడ్, కోశాధికారి టైటస్‌పాల్, ప్రచార కార్యదర్శి జగదీష్‌కుమార్, నరేష్, కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద భక్తుల రద్దీ



నవాబుపేట: మండలంలోని పర్వాతాపూర్ మైసమ్మ దేవాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి ఆలయానికి జనం అధికంగా రావటంతో అడవి ప్రాంతం భక్తులతో నిండిపోయింది.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డాకుల: మండలంలోని నాగాయపల్లికి చెందిన చెన్నయ్య అనే యువకుడు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. చక్రపాణిరెడ్డి, గంగిరెడ్డి, చెన్నకేశవులు, మన్నెం, వెంకటయ్య ఉన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

స్టేషన్ మహబూబ్‌నగర్: పట్టణంలోని పలు దేవాలయాల్లో ఆదివారం వసంత పంచమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు చేశారు. జెడ్పీ కార్యాలయం సమీపంలోని శ్రీద్వారకామాయి బాబా మందిరంలో వసంత పంచమిని సామూహిక అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: డోకూర్ సమీపంలోని తపోవన్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. పాఠశాలలో వేద పండితుల ఆధ్వర్యంలో సరస్వతి వ్రతం, హోమాలు చేశారు. పలువురు మహిళలు తమ చిన్నారులతో పూజలకు హాజరుకాగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు, అమర్నాథ్, అనుదీప్, అనురాధ, ఉమ, అపర్ణ, పావని, స్వప్న, శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా, స్వర్ణలత, మౌనిక, జయంతి, భవాని తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ శ్రీద్వారకామాయి బాబా మందిరంలో అక్షరాభ్యాసంలో పాల్గొన్న భక్తులు

అపోహలు తొలగేలా సందేశాలు

● ఆకట్టుకున్న 'మా మస్జిద్' సందర్శన

జడ్చర్ల టౌన్: ముస్లింల పట్ల ఉన్న అపోహలను తొలగించేలా సమాజ శ్రేయస్సు, అభివృద్ధి కోసం మతపెద్దలు స్ఫూర్తిదాయక సందేశాలు ఇచ్చారు. ఆదివారం పట్టణంలో జూనియర్ కళాశాల రోడ్డులో ఉన్న మస్జిద్–ఈ– తహీద్‌లో నిర్వహించిన 'మా మస్జిద్' సందర్శన ఆకట్టుకుంది. సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్యం పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు డా.లక్ష్మారెడ్డి, ఎర్రశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి.శివకుమార్ హాజరయ్యారు. మస్జిద్ సందర్శన ఎందుకు చేయాలో వివరించారు. ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన వ్యాపారులు, మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్, కార్యదర్శి అబ్దుల్‌హసీఫ్, అయూబ్, అజహర్ పాల్గొన్నారు. మస్జిద్ సందర్శనకు వచ్చినవారికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



మస్జిద్ సందర్శనకు హాజరైన వ్యాపారులు

బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

జడ్చర్ల: స్థానిక శ్రీరాంనగర్‌కు చెందిన కృష్ణ, ఎక్బాల్, శ్రీనివాస్, యూసూఫ్ ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, మురళీ పాల్గొన్నారు.

నేడు సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో శ్రీరామకళా నాట్య మండలి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సత్యహరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు కళాకారులు శంకరయ్య, నర్సింహులు, కిషన్ బాబు తెలిపారు. మండలంలోని కళాకారులు, ప్రజలు నాటక ప్రదర్శనకు హాజరై వీక్షించాలని వారు కోరారు.

రక్తదాన శిబిరం

నవాబుపేట: మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని యువత పెద్దఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సోమవారం కేక్ కట్‌చేసి అనంతరం ర్యాలీగా జడ్చర్లలో జరిగే రక్తదాన శిబిరానికి తరలివెళ్లనున్నట్లు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, ప్రతాప్, యువత అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ కార్మికులకు, రైతులకు వ్యతిరేకం



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కేంద్ర బడ్జెట్ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా ఉందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 5న జరిగే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను ఎత్తివేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 5న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలన్న, సీఐటీయూ జిల్లా కోశాధికారి బి.చంద్రకాంత్, ఆయా సంఘాల నాయకులు రాజ్‌కుమార్, ఎం.డి. ముక్తార్‌ఖాన్, మోహన్‌రావు, సయ్యద్ జహంగీర్ పాల్గొన్నారు.

వైద్యుల సూచనలు పాటించాలి

● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



వైద్యశిబిరంలో వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆరోగ్యానికి వైద్యుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక శివశక్తినగర్‌లో నితిన్ హాస్పిటల్, ఎంకే హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసిన హాస్పిటళ్ల సిబ్బంది, శివశక్తినగర్ యువజన సంఘం సభ్యులు, నిర్వాహకులు భరత్‌ను ఎమ్మెల్యే అభినందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైద్యులు మహేశ్‌కుమార్, నితిన్, వెంకట రవితేజ, అక్షిత, మహేష్, పవన్‌కుమార్, జువేరియా అంజుం, సునీత, హాసిని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, భరత్‌కుమార్, ఏర్పుల నాగరాజు, ఫయాజ్, ముకర్రం, మనోహర్, మొయిజ్, అజయ్ పాల్గొన్నారు.

నేటి నుంచి సత్యనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు

జడ్చర్ల టౌన్: తెలంగాణ అన్నవరంగా పేరుగాంచిన బాదేపల్లి సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం నుంచి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. 2014ఏప్రిల్‌లో ప్రారంభమైన ఆలయంలో ప్రతిఏటా మాఘమాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని శ్రీసత్యనారాయణ స్వామి సేవాసమితి నిర్ణయించింది. ఈ ఏడాది నిర్వహించే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో గంగాపురం లక్ష్మీనారాయణ ఆశ్రమం నిర్వాహకులు పరమాత్మానందగిరి స్వామి ఆధ్యాత్మిక సందేశాలను ఇవ్వనున్నారు.

ఉత్సవ వివరాలు..

సోమవారం తెల్లవారుజామున 5గంటలకు సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, 6గంటల నుండి గోపూజ, ధ్వజారోహణం, ప్రధాన కలశస్థాపన, వసంతోత్సవం, అగ్ని ప్రతిష్ఠ, విశ్వక్సేన గణపతి హోమం నిర్వహించనున్నారు. సాయంత్రం 4గంటలకు శకటోత్సవం, చంద్రవాహన సేవ, సహస్ర దీపాలంకరణ సేవ చేయనున్నారు. మంగళవారం సుప్రభాత నిత్యసేవలు, లక్ష్మీకుబేర సుదర్శనహోమం, లక్షపుష్పార్చన, గరుడ వాహనసేవ, డోలోత్సవం, భజన కార్యక్రమాలు జరిపించనున్నారు. బుధవారం విశేష చండీయాగం, వసంతోత్సవం, గరుడ వాహనసేవ, పవళింపుసేవ, ధార్మిక సందేహాలుంటాయి. గురువారం సుప్రభాత నిత్య పూజలతో పాటు తమలపాకుల అర్చన, స్వామి అమ్మవార్ల కల్యాణం, సాయంత్రం రథోత్సవం కొనసాగుతుంది. శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, పూర్ణాహుతి, చక్రస్నానం, ఆశీర్వచనం, మహామంగళహారతి, తీర్థప్రసాదాల వితరణలో ఉత్సవాలు ముగియనున్నాయి.



ఆలయంలో కొలువుదీరిన రమాసహిత సత్యనారాయణ స్వామి..

చెన్నకేశవస్వామి..

దేవరకద్ర: మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం స్వామివారి అభిషేకం, ప్రత్యేక అలంకారం, పుణ్యాహవచనం, ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయం పది గంటలకు మహాసుదర్శన హోమం నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం 7గంటలకు విశేషపల పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకారంతో పూజలు నిర్వహిస్తారు. 11.30 గంటలకు చెన్నకేశవ స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా కల్యాణం జరిపిస్తారు. బుధవారం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



చెన్నకేశవస్వామి దేవాలయం

ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరి



మహబూబ్‌నగర్ బోయపల్లిలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎంఈఎఫ్ నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణలో కాంగ్రెస్ వైఖరి నిర్లక్ష్యంగా ఉందని ఎంఈఎఫ్ జిల్లా నాయకుడు బోయపల్లి ఆంజనేయులు విమర్శించారు. ఆదివారం మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలోని బోయపల్లిలో 'లక్ష దప్పులు–వేల గొంతుల' సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే వర్గీకరణను అమలుచేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని, ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణను వర్తింపచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. మాజీ కౌన్సిలర్ శరత్‌చంద్ర, నర్సింహులు, మోతీలాల్, ఎంఈఎఫ్ నాయకులు రాములు, నర్సిములు, యాదయ్య, మల్లేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింహులు, కావలి మాసయ్య, శ్రీనివాసులు, యాదయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

నవాబుపేట: 'లక్ష దప్పులు– వేల గొంతులు' కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను అంబేడ్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ఎంఆర్‌పీఎస్ నాయకుడు శాంతయ్య విడుదల చేశారు. మాజీ ఎంపీటీసీ సత్యం, మాజీ సర్పంచ్‌లు, దండోరా నాయకులు శంకర్, బాలయ్య, ఆనంద్, వెంకటయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

జడ్చర్ల టౌన్: ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'లక్షడప్పులు– వేల గొంతులు'కు సంబంధించిన వాల్‌పోస్టర్లను స్థానిక అంబేడ్కర్‌చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాఇన్‌చార్జి జంగయ్య మాదిగ ఆవిష్కరించారు. నాయకులు దగ్గుల బాలరాజు, కరాటే శ్రీను, వినోద్ మాదిగ, కందూరి యాదయ్య, దేపల్లి రాజేష్‌మాదిగ, ఫకీర్‌హక్కుల పోరాట సమితి నాయకులు జహంగీర్ పాష, నాయకులు స్వామి, శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రవల్లి రాములు ఆధ్వర్యంలో మండల, జిల్లా నాయకులు 'లక్షడప్పులు– వేల గొంతులు'కు సంబంధించిన వాల్‌పోస్టర్లను వాల్ పోస్టరును విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ శాంతీబాయి, సురేష్, పవన్‌కుమార్, రాజేశ్వర్, జెట్టి నర్సింహులు, వేణు, రహీం, సునీల్, జునేద్, లాలు, తిర్మలేష్ పాల్గొన్నారు.

ప్రమాదకర మలుపులు



భూత్పూర్ సమీపంలో నాగర్‌కర్నూల్ వెళ్లే దారిలో ప్రమాదభరితంగా ఉన్న మలుపు



చౌలతండా వద్ద ఉన్న మలుపు

భూత్పూర్ పట్టణ శివారుతో పాటు మండలంలోని కొత్తమొల్గర, చౌలతండా వద్దఉన్న మలుపులు ప్రమాదకరంగా మారాయి. పట్టణ సమీపంలోని మలుపు వద్ద కర్వెనకు వెళ్లే దారి ఉండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు. గోప్లాపూర్, కొత్త మొల్గర వద్ద మలుపుల వద్ద సూచికల బోర్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చౌలతండా వద్ద రెండు చోట్ల మలుపులు ఉండటంతో పదుల సంఖ్యలో ఐదేళ్లలో మృత్యువాత పడ్డారు. అధికారులు చొరవ చూపి మలుపుల వద్ద సూచికల బోర్డులు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు. - భూత్పూర్

ప్రతిభను వెలికితీసేందుకు ఉత్సవాలు దోహదం

స్టేషన్ మహబూబ్‌నగర్: జానపద నృత్యాలు, ఏకపాత్రాభినయం, లఘు నాటికలు అంశాల్లో యువత ప్రతిభను వెలికితీసేందుకు సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు దోహద పడుతాయని ఆ ఉత్సవాల వేదిక కమిటీ గౌరవాధ్యక్షుడు డా.మధుసూదన్‌రెడ్డి, అధ్యక్షుడు బెక్కం జనార్దన్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 5, 6 తేదీల్లో సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని కోరా రు. ఈ ఉత్సవాల్లో బతుకమ్మ, కోలాటం, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల వేదిక ప్రధానకార్యదర్శి కురుమూర్తి, కురుమయ్య, ప్రమోద్, రాములు, కార్యదర్శులు ప్రశాంత్, భరత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు బెక్కం జనార్దన్ తదితరులు